వాల్మీకి అభివృద్ధి కార్పొరేషన్ అవినీతిపై
రంగంలోకి సీబీఐ

బెంగళూరు, జూన్ 5 (ఆంధ్రజ్యోతి): వాల్మీకి అభివృద్ధి కార్పొరేషన్‌లో కోట్లాది రూపా యల అవినీతికి సంబంధించి విచారణకు సీబీఐ అధికారులు రంగంలోకి దిగారు. యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సీఎండీ సూచన మేరకు తూర్పు విభాగం డీజీఎం మహేశ్ ఫిర్యాదు చేశా రు. ఆ మేరకు సీబీఐ అధికారులు ఐదుగురిపై ప్రాథమికంగా కేసు నమోదు చేశారు. వీరిలో బ్యాంకుకు చెందిన ముగ్గురు అధికారుల తోపాటు మరో ఇద్దరు ఉన్నారు. సీబీఐ రంగంలోకి దిగడం తో రాష్ట్ర ప్రభుత్వంలో అలజడి మొదలైంది. ఎస్టీ సంక్షేమశాఖ మంత్రి బి. నాగేంద్రకు సీబీఐ నోటీసులు జారీ చేసే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం వాల్మీకి కార్పొరేషన్‌లో జరిగిన అవినీతిపై సిట్ అధికారులు దర్యాప్తు చేస్తున్నారు. కార్పొరేషన్ అకౌంటెంట్ చంద్రశేఖర్ డెత్‌నోట్‌లో అవినీతి అంశా లను ప్రస్తావించడంతో వెలుగులోకి వచ్చింది. ప్రస్తుతం సిట్ దర్యాప్తు చేసిన వివరాలను సీబీఐకి అప్పగించనున్నారు. యూనియన్‌బ్యాంకు ఎంజీ రోడ్డు శాఖ నుంచి 18 ఖాతాలకు నగదు బదిలీ చేశారు. ఈ వివాదంలో మంత్రి నాగేంద్ర రాజీనామా చేయాలని ప్రతిపక్ష బీజేపీ డిమాండ్ చేస్తుండగా ముఖ్యమంత్రి సిద్దరామయ్య ఈ అంశంపై దాటవేశారు. సీబీఐ నోటీసులు జా రీ చేసి విచారణకు వెళ్తే అరెస్టు చేసే అవకాశాలు ఉన్నట్టు తెలుస్తోంది.




కేంద్ర కేబినెట్‌పై ఆశలు

రేసులో ముగ్గురు మాజీ ముఖ్యమంత్రులు

పద్మశ్రీ మంజునాథ్, యువరాజు యదువీర్‌కూ అవకాశం..?

బెంగళూరు, జూన్ 5 (ఆంధ్రజ్యోతి): కేంద్రంలో ఎన్డీయే సారథ్యంలో ప్రధానమంత్రిగా నరేంద్రమోదీ మూడోసారి ప్రభుత్వం ఏర్పాటు చేసేందుకు దక్షిణాది రాష్ట్రాలు కీలకమయ్యాయి. గతంలో కర్నాటక నుంచి మాత్రమే అత్యధిక ఎంపీలు ఉండేవారు. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌లో తెలుగుదేశం, జనసేన, బీజేపీ కూటమికి 21 స్థానాలు, కర్ణాటక బీజేపీ, జేడీఎస్ కూటమికి 19 స్థానాలు, తెలంగాణలో బీజేపీకి 8 స్థానాలు దక్కాయి. ఇలా దక్షిణాది నుంచి అధికంగా ఎంపీలు ఉండడంతోనే కేంద్రంలో ఎన్డీయే ప్రభుత్వం ఏర్పాటుకు దోహదపడుతోంది. సొంత పార్టీ బీజేపీకి చెందిన సీనియర్లు, వారి అనుభవాలతోపాటు మిత్రపక్షాలకు కేబినెట్‌లో ప్రాధాన్యత ఇవ్వాల్సి ఉంటుంది. ఇప్పటికే దక్షిణాది రాష్ట్రాలకు ఎన్డీయేలో ప్రాధాన్యతపై ఢిల్లీలో చర్చలు జరుగుతున్నట్టు తెలుస్తోంది. కర్ణాటక నుంచి ప్రధాని మోదీ కేబినెట్‌లోకి చేరేవారు ఎవరనేది ఆసక్తి రేపుతోంది. బీజేపీ నుంచి 17మంది ఎంపీలు గెలుపొందారు. వీరిలో ప్రస్తుతం కేబినెట్‌లో ఉన్న పార్లమెంటరీ వ్యవహారాలశాఖ మంత్రి ప్రహ్లాద్‌జోషి, కేంద్ర వ్యవసాయ సహాయశాఖ మంత్రి శోభాకరంద్లాజె ఉన్నారు. మరోవైపు రాష్ట్రం నుంచి ముగ్గురు మాజీ సీఎంలు లోక్‌సభకు వెళ్లారు. వీరిలో జగదీశ్ శెట్టర్, బసవరాజ్ బొమ్మైతో పాటు జేడీఎస్ నేత కుమారస్వామి ఉన్నారు. మరోవైపు బీజేపీ మేధావుల కోటాలో హృద్రోగ నిపుణుడు పద్మశ్రీ గ్రహీత డాక్టర్ సీఎన్ మంజునాథ్ ఉన్నారు. కేపీసీసీ అధ్యక్షుడు, ఉపముఖ్యమంత్రి డీకే శివకుమార్ తమ్ముడు, సిట్టింగ్ ఎంపీ డీకే సురేశ్‌పై 2.69లక్షలకు పైగా మెజారిటీతో విజయం సాధించారు. కాంగ్రెస్‌లోనే కాకుండా బెంగళూరు గ్రామీణలో తిరుగులేదని విర్రవీగిన వారికి కోలుకోలేని రీతిలో మంజునాథ్ దెబ్బకొట్టారు. గెలిచి వస్తే కేంద్రంలో ఆరోగ్యశాఖ మంత్రి మీదేనంటూ అధిష్ఠానం పెద్దలు ఎన్నికలకు ముందే హామీ ఇచ్చినట్టు తెలుస్తోంది. అన్నీ అనుకూలిస్తే మంజునాథ్‌కు కీలక శాఖ దక్కే అవకాశం ఉంది. ముఖ్యమంత్రులుగా వ్యవహరించినవారికి కేవలం ఎంపీలుగానే సరిపెట్టకుండా సముచితస్థానం ఇవ్వాలనే చర్చకూడా ఉంది. జేడీఎస్ నుంచి కుమారస్వామికి మంత్రి పదవి అనేది మైత్రికి ముందే స్పష్టమైంది. ఇలా ఏ కోణంలో పరిశీలించినా కనీసం ఐదుకు పైగానే మంత్రి పదవులు దక్కే అవకాశం ఉంది. ప్రస్తుత కేబినెట్‌లో రాష్ట్రం నుంచి ప్రహ్లాద్‌జోషి, శోభాకరంద్లాజె, రాజీవ్ చంద్రశేఖర్, భగవంతఖూబా ఉన్నారు. జోషి, శోభాకరంద్లాజె విజయం సాధించారు. రాజీవ్‌చంద్రశేఖర్ కేరళ నుంచి ఎంపీగా పోటీ చేశారు. బీదర్ నుంచి పోటీ చేసిన భగవంత్‌ఖూబా కాంగ్రెస్ అభ్యర్థి అత్యంత పిన్నవయస్కుడు 26 ఏళ్ల సాగర్‌ఖండ్రే చేతిలో ఓటమి చెందారు. ఇక సీనియారిటీ ప్రకారం పరిశీలిస్తే గతంలో కేంద్ర మంత్రిగా వ్యవహరించిన రమేష్‌జిగజిణగి ఉన్నారు. ఎక్కువ సార్లు విజయం సాధించిన పీసీ గద్దిగౌడర్ కూడా ఉన్నారు. బాగల్‌కోట నుంచి గద్దిగౌడర్ 2004 నుంచి వరుసగా గెలుపొందుతూ వస్తున్నారు. ఇలా ఐదోసారి ఎంపీగా ఎన్నికయ్యారు. రాష్ట్రంలో మంత్రిగా, శాసనసభ స్పీకర్‌గా వ్యవహరించిన విశ్వేశ్వరహెగ్డే కాగేరి ఉత్తరకన్నడ నుంచి 3.37 లక్షల మెజారిటీ సాధించారు. మైసూరు రాజకుటుంబానికి చెందిన యదువీర్ ఎంపీ అయ్యారు. ఆయనకు అభిమానులు అత్యధికంగా ఉండటమే కాకుండా రాజకుటుంబానికి చెందినా సాధారణ వ్యక్తిగా ఉండేందుకు ఇష్టపడుతారనేది పలు సందర్భాలలో రుజువయింది. ఇటీవల ఎన్నికల ప్రచారానికి ప్రధాన మంత్రి నరేంద్రమోదీ వచ్చారు. ప్యాలెస్ మైదానంలో సభ జరగడంతో వాటర్‌బాటిళ్లు, తినుబండారాల వ్యర్థాలతో అధ్వానంగా మారింది. మరుసటి రోజు తెల్లవారక ముందే భార్య త్రిషికా కుమారితో కలిసి మైదానంలో చెత్తను శుభ్రం చేయడం అన్నివర్గాల ప్రజలను ఆలోచన కలిగించింది. ఇదే సందర్భంలో యదువీర్ మేం ప్రచార సభ జరిపినందుకు అధ్వానంగా మారిందని సాధారణంగా మార్చడం మా బాధ్యత అన్నారు. దీనికి తోడు ముఖ్యమంత్రి సిద్దరామయ్య సొంతూరులో కాంగ్రెస్ అధికార ప్రతినిధి ఎం లక్ష్మణ్‌ను గెలిపించేందుకు ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నా సాధ్యం చేయలేకపోయారు. ఇక దక్షిణకన్నడ నుంచి కెప్టెన్ బ్రిజేష్ చౌట మాజీ సైనికుడు కావడంతో ఆయనను మంత్రిని చేస్తే దేశమంతటా ఆదర్శంగా ఉంటుందనే అభిప్రాయాలు ఉన్నాయి. జేడీఎస్ కోటాలో కుమారస్వామికి, వైద్య ప్రముఖుడిగా మంజునాథ్‌కు కేబినెట్‌లో చోటు లభిస్తే బావ, బావమరిది కేంద్రమంత్రులు కానున్నారు. మాజీ ప్రధాని దేవెగౌడ పెద్దకుమార్తె అనసూయమ్మ భర్త డాక్టర్ మంజునాథ్ కాగా కొడుకు కుమారస్వామి అనేది తెలిసిన విషయమే. ఇలా ఏకంగా పదిమంది దాకా భిన్నమైన ప్రత్యేకతలు, అనుభవం కలిగిన వారిలో కేబినెట్‌లోకి చేరేవారు ఎంతమంది అనేది కుతూహలంగా ఉంది.





తుంగభద్ర నీటి మట్టం : 1633 అడుగులు

	ప్రస్తుతం	గత ఏడాది
నీటి మట్టం (అడుగులు)	1,577.82	1,581.04
ఇన్‌ఫ్లో (క్యూసెక్కులు)	517	889
ఔట్ ఫ్లో (క్యూసెక్కులు)	05	227
సామర్థ్యం (టీఎంసీలు)	3.50	5.00

ప్రశాంతంగా ఎన్నికల నిర్వహణ.. కలెక్టర్ మిశ్రా అభినందన

బళ్లారిసిటీ, జూన్ 5: బళ్లారి లోక్‌సభ నియోజకవర్గ ఎన్నికలలో చురుగ్గా పాల్గొన్న అందరికీ జిల్లా కలెక్టర్, జిల్లాఎన్నికల అధికారి ప్రశాంత్ కుమార్ మిశ్రా కృతజ్ఞతలు తెలిపారు. ఎన్నికల ప్రక్రియపై ఎప్పటికప్పుడు విస్తృత ప్రచారం చేస్తూ సహకరించిన అన్ని శాఖల అధికారులు, ప్రజాప్రతినిదులు, మీడియాప్రతినిధులందరినీ ఆయన అభినందించారు.

బస్సుల కొరతతో ఇబ్బందులు



బస్సుల కోసం ప్రయాణికుల ఎదురుచూపులు

సిరుగుప్ప, జూన్ 5 : ఆర్టీసీ బస్సుల కొరతతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రాష్ట్రప్రభుత్వం ఉచిత బస్సు సేవలు కల్పించడం ప్రజలకు ఎంతో మేలు కలిగించింది. కాకపోతే బస్సుల సంఖ్య తగ్గించడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గంటల కొద్దీ ఎదురుచూసినా బస్సులు దొరకడం లేదు. చాల సమయం తర్వాత ఒక బస్సు వస్తే రద్దీతో ప్రయాణికులు సతమతమవుతున్నారు. కావున రాష్ట్ర ప్రభుత్వం అదనపు బస్సుసేవలను ప్రారంభించాలని ప్రయాణికులు కోరుతున్నారు.

మొక్కలు పెంచి పరిసరాలను కాపాడాలి



మొక్కలు నాటుతున్నన్యాయాధికారి

సిరుగుప్ప, జూన్ 5 : మొక్కలు నాటి పరిసరాలను కాపాడాలని సిరుగుప్ప తాలుకా జడ్జి హుస్సేన్‌సాబ్ తెలిపారు. సిరుగుప్ప పట్టణంలోని శివజ్యోతి కళాశాలలో ప్రపంచ పర్యావరణ దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయాధికారి హుస్సేన్ సాబ్ మొక్కలు నాటి మాట్లాడుతూ పుష్కలంగా వర్షాలు కురవాలంటే చెట్లను పెంచాలని తెలిపారు. ప్రతి ఒక్కరు తమ ఇంటి ఆవరణలో మొక్కలు నాటాలని ఆయన కోరారు. వాతావరణం స్వచ్ఛంగా వుండాలంటే పరిసరాలు అత్యవసరమని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా విశ్వజ్యోతి కళాశాల అధ్యక్షులు బసలింగప్ప, న్యాయవాదులు విద్యార్థులు పాల్గొన్నారు.

దేవదాసీల డిమాండ్లు నెరవేర్చాలి


బళ్లారి సిటీ,జూన్ 5: దేవదాసీ మహిళల డిమాండ్లను నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ కర్ణాటక రాష్ట్ర దేవదాసీ మహిళా విముక్తి సంఘం బుధవారం జిల్లాకలెక్టర్‌కు వినతి పత్రం సమర్పించింది. ఈసందర్భంగా సంఘం అధ్యక్షులు ఈరమ్మ మాట్లాడుతూ మూడు నాగేళ్లగా పెన్షన్ అందని దేవదాసీ మహిళలకు వెంటనే పెన్షన్ అందించాలన్నారు. ఎంపిక చేసిన ఇండ్ల నిర్మాణానికి ఆర్డర్ లెటర్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. 2017నుండి 2023వరకు ద రఖాస్తు చేసుకున్న దేవదాసీ మహిళలక సర్వే నంబర్378 భూమిలో ప్లాట్‌లు ఇవ్వాలన్నారు.గంగా కల్యాణ్ పథకంలో అర్జివేసుకున్న వారికి బోర్‌వేయాలన్నారు. ఈసందర్భంగా జిల్లా కార్యదర్శి స్వామి, సండూర్ తాలూకా కార్యదర్శి దురుగమ్మ, యంకమ్మ,హులిగమ్మ, వీరేశ్ తదితరలు పాల్గొన్నారు.

ఆగస్టు 4న బళ్లారిలో స్టీల్ సిటీ రన్

బళ్లారి సిటీ, జూన్ 5: బళ్లారి సైక్లిస్ట్, రన్నర్స్ ఫౌండేషన్ నగరంలో ఆగస్ట్ 4న రన్ నిర్వహిస్తున్నట్లు బళ్లారి సైక్లిస్ట్ అండ్ రన్నర్స్ ఫౌండేషన్ అధ్యక్షుడు డాక్టర్ రవిశంకర్, డాక్టర్ బి.కే.సుందర్ తెలిపారు. నగరంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఆగస్ట్ 4న జిందాల్, కిష్కిందా విశ్వవిద్యాలయం, మోదీ ఫౌండేషన్, ఎస్‌బీఐ బ్యాంక్, బికేఎస్ ఫౌండేషన్, నంది ఎడ్యుకేషన్ అండ్ చారిటబుల్ ట్రస్ తదితర సంస్థల సహకారంతో రన్ నిర్వహిస్తామన్నారు. గతేడాది 2500మంది పాల్గొన్నారని, ఈసంవత్సరం 3వేలకు పైగా పాల్గొనే అవకాశం ఉందన్నారు. ప్రపంచ మధుమేహ దినోత్సవం, ప్రపంచ హృదయ దినోత్సవం తదితర వాటిలో ప్రజల్లో ఆరోగ్య అవగాహన కల్పించడానికి వివిధ కార్యక్రమాలు నిర్వహించామన్నారు.

ప్రజల ఆశీస్సులతోనే అఖండ విజయం

బళ్లారి నూతన ఎంపీ తుకారాం



ఎంపీ ఈ తుకారామ్‌ను అభినందిస్తున్న అభిమానులు, కార్యకర్తలు

కంప్లి, జూన్ 5 : లోక్‌సభ ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలుపొందడానికి ప్రజల ఆశీర్వాదమే కారణమని బళ్లారి లోక్‌సభ నియోజకవర్గం నుంచి విజయం సాధించిన కాంగ్రెస్ అభ్యర్థి ఈ తుకారామ్ తెలిపారు. ఆయన నివాసంలో బుధవారం ఉభయ జిల్లాల్లోని కార్యకర్తలు, అభిమానులు సన్మానం చేసేందుకు పోటెత్తారు. ఈ సందర్భంగా తుకారాం మాట్లాడుతూ ఉభయ జిల్లాల ప్రజలు తమపై నమ్మకం వుంచి ఈ గెలుపునిచ్చారన్నారు. అదే నమ్మకంతో తాను కూడా కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చే సదుపాయాలను ప్రజలకు అందిస్తామన్నారు. గతంలో సండూరు నియోజకవర్గంలో తనకు నాలుగు సార్లు గెలుపునిచ్చారని, అలాగే ఈ లోక్‌సభ ఎన్నికల్లో బళ్లారి, విజయనగర జిల్లాల ప్రజలు తనను నమ్మి భారీ మెజార్టీని అందించారన్నారు. త్వరలోనే సండూరు నియోజకవర్గం ఎమ్మెల్యే స్థానానికి తమ కుటుంబం నుంచే ఒకరు బరిలో దిగుతారని, వారిని కూడా ప్రజలు గెలిపించాలని కోరారు. తన జీవితంలో ఎన్నడూ సండూరు ప్రజల మేలు మరువలేనన్నారు.

ఈశాన్య పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓట్ల లెక్కింపు నేడు

బళ్లారి, జూన్ 5(ఆంధ్రజ్యోతి): ఈశాన్య కర్ణాటక జిల్లా పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓట్లు లెక్కింపు గురువారం కలబురగి రెవెన్యూ డివిజనల్ కార్యాలయంలో నిర్వహిస్తున్నారు. బళ్లారి, కొప్పళ, విజయనగర, కలబురగి, యాదగిరి, రాయచూరు, బీదర్ జిల్లాల పరిధిలో ఉండే పట్టభద్రుల ఎన్నికల ఓట్లు లెక్కింపు గురువారం ఉదయం 8 గంటలకు ప్రారంభం కానుంది. ఇక్కడ మొత్తం 1,56,623 మంది ఓటర్లు ఉన్నారు. బీజేపీ, కాంగ్రెస్, ఇండిపెండెంట్ ఈ ముగ్గురి మధ్య పోటీ నెలకొంది.. బీజేపీ నుండి అమర్‌నాథ్ పాటిల్, కాంగ్రెస్ నుండి చంద్రశేఖర్ పాటిల్, ఇండిపెండెంట్‌గా ఎన్. ప్రతాప్‌రెడ్డి రంగంలో ఉన్నారు. 109,044 ఓట్లు పోలయ్యాయి. గురువారం ఓట్లు లెక్కింపుకు కలబురగి రెవెన్యు అధికారులు సర్వం సిద్ధం చేశారు. ఈఎన్నికల్లో బీజేపీ, కాంగ్రెస్ అభ్యర్థులు గెలుస్తారా? లేదా ఇండిపెండెంట్ అభ్యర్థి విజయం సాదిస్తారా? అనే కుతూహలం నెలకొంది.

కాంగ్రెస్‌కు పెట్టనికోట కల్యాణ కర్ణాటక

- బళ్లారి, కొప్పళ, రాయచూరు, కలబురగి, యాదగిరి స్థానాలలో కాంగ్రెస్ విజయకేతనం



బళ్లారి, జూన్ 5(ఆంధ్రజ్యోతి): ఏఐసీసీ అధ్యక్షుడు, మల్లికార్జున ఖర్గే సొంత స్థావరం, ముఖ్యమంత్రి సిద్దరామయ్యకు పట్టు ఉండే జిల్లాలు అయిన అప్పటి హైద్రాబాద్ కర్ణాటక, ఇప్పటి కల్యాణ కర్ణాటక జిల్లాలు అయిన బళ్లారి, కొప్పళ, రాయచూరు, కలబురగి, యాదగిరి ఈ 5 స్థానాల్లో ఎంపీ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయ కేతనం ఎగురవేసింది.. ఇంతక ముందు ఈ 5 స్థానాల్లో బీజేపీ ఎంపీలూ ఉండేవారు. ఈ సారి ఎన్నికల్లో ఇక్కడ కాంగ్రెస్ ఎంపీలు గెలుపొందడం విశేషం, ముఖ్యంగా ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, సొంత ప్రాంతంగా ఈ ప్రాంతాన్ని చెబుతారు. ముఖ్యంగా కాంగ్రెస్ కల్యాణ కర్ణాటక కు హెచ్‌కే 371జే ఇవ్వడం కాంగ్రెస్‌కు కలిసొచ్చిన అంశం.. అంతే కాకుండా ఈ ప్రాంతంలో దళితులు, వెనుకబడిన వర్గాలు, ముస్లీం ఓ టర్లు ఎక్కువగా ఉన్నారు. దీంతో ఈ ప్రాంతం కాంగ్రెస్‌కు పెట్టని కోటగా మారిందని రాజకీయ వర్గాలు పేర్కొంటున్నాయి. కాంగ్రెస్ విజయం సాధించిన 9 ఎంపీ స్థానాల్లో కల్యాణ కర్నాటక నుండే ఈ ఐదు ఎంపీ స్థానాలు గెలిచి కాంగ్రెస్ తన పట్టు నిలుపుకుంది.

అందరూ మొక్కలను పెంచాలి: డీహెచ్‌ఓ



మొక్కలు నాటేకార్యక్రమంలో మాట్లాడుతున్న డీహెచ్‌ఓ రమేశ్‌బాబు

బళ్లారి సిటీ. జూన్ 5: భూమిని సహజ స్థితికి తీసుకురావడానికి ప్రతి ఒక్కరు మొక్కలను నాటి వాటిని పెంచాలని జిల్లా ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ అధికారి రమేశ్‌బాబు తెలిపారు. పర్యావరణ పరిరక్షణ మనందరి ప్రథమ కర్తవ్యమని పేర్కొన్నారు. జిల్లా ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ కార్యాలయ ఆవరణలో బుధవారం మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవంలో భాగంగా పునరుద్ధరణ కరువు నివారణ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్లాస్టిక్ రహిత వాతావరణాన్ని నెలకొల్పేందుకు ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించి తమ ఇంటి ఆవరణలో మొక్కలు నాటాలన్నారు. ప్లాస్టిక్ వినియోగాన్ని నియంత్రిస్తే భవిష్యత్ తరాలకు మెరుగైన జీవితాన్ని అందించడానికి వీలవుతుందన్నారు. ఎన్‌పీసీసీహెచ్ జిల్లా నోడల్ అధికారి డాక్టర్ అబ్దుల్లా మాట్లాడుతూ, జిల్లా ఆసుపత్రి తాలూకా ప్రభుత్వ ఆసుపత్రులు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో మంచి వెంటీలేషన్‌ను అందించడంతో పాటు ఔషద మొక్కలు, చెట్లను పెంచడం వంటి కార్యక్రమాలను నిర్వహించాలని సంకల్పించారు. మొక్కల వేర్లు నేలను పట్టుకోవడం వల్ల నేల కోతను అరికట్టవచ్చని, తద్వారా భూగర్భ జలాలు మెరుగుపడతాయని ఆయన అభిప్రాయపడ్డారు. ఈకార్యక్రమంలో జిల్లాకీటక శాస్త్రవేత్త నందకాడి,జిల్లా విబిటీసీకన్సల్టెంట్ ప్రతాప్, జిల్లా ఆరోగ్య విద్యాధికారి ఈశ్వర్ దాసప్పనవర్, తాలూకా ఆరోగ్య అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణ మన కర్తవ్యం

- పర్యావరణ దినోత్సవంలో మొక్కలు నాటిన కలెక్టర్



మొక్కను నాటి నీరుపోస్తున్న డీసీ ప్రశాంత్‌కుమార్ మిశ్రా

బళ్లారి సిటీ. జూన్ 5: ప్రతి ఒక్కరూ మొక్కలు నాటడం ద్వారా పర్యావరణ పరిరక్షణకు సహకరించాలని జిల్లాకలెక్టర్ ప్రశాంత్‌కుమార్ పిలుపునిచ్చారు. ప్రాంతీయ అటవీశాఖ, జిల్లాపంచాయితీ, మహానగర కార్పోరేషన్ సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం నగరంలోని కోటే క్రికెట్ క్లబ్ ఆవరణలో మొక్కలు నాటి నీరు పోశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, పర్యావరణ సమస్యలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగిఉండాలన్నారు. తమ చుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. ఈసందర్భంగా బళ్లారి జోనల్ ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ లోకేశ్‌కుమార్, జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ రంజీత్ కుమార్ బండారు, బళ్లారి రీజినల్ డిప్యూటీ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ సందీప్ సూర్యవంశీ, విద్యార్థులు పాల్గొన్నారు.

నీట్ మెడికల్ ఎంట్రెన్స్‌లో సర్ ఎంవీ విద్యార్థుల ప్రతిభ



నవాజ్ | కె. అంశిక | దుష్యంత్ | శృతి | ప్రజ్వల్‌కొండ | కొట్రేశ్ బసాపూర్ | ఆకాశ్ పాటిల్ | మహ్మద్ సుహైల్

బళ్లారిసిటీ, జూన్ 5: మెడికల్ ఎంట్రెన్స్ ప్రవేశ పరీక్షలో శిక్షణకు పేరు గాంచిన సర్ఎంవీ విద్యార్థులు ఈసారి కూడా నీట్ ఫలితాల్లో మంచి మార్కులు సాధించి సర్ఎంవీ(దావణగెరె) సంస్థకు గర్వకారణంగా నిలిచారు. మంగళవారం విడుదలైన నీట్ ఫలితాల్లో సృష్టి అనే విద్యార్థి 720కి గాను 711 మార్కులు సాధించారు. ఇన్‌స్టిట్యూట్‌లోని మరో విద్యార్థి దుష్యంత్ 720కిగాను 710 మార్కులు సాధించి కొత్తరికార్డు సృష్టించారు.

కర్ణాటక రాష్ట్రంలో ఈసంస్థకు చెందిన ఎనిమిది మంది విద్యార్థులు 700కు పైగా మార్కులు సాధించారు. విద్యార్థులు సాధించిన విజయం పట్ల కళాశాల యాజమాన్యం మండలి, ప్రిన్సిపాల్, లెక్చరర్లు, సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు.

నీట్‌లో బెస్ట్ కాలేజీ విద్యార్థుల సత్తా



అనిల్‌కుమార్ | ప్రదీప్‌కుమార్ | వైష్ణవి | మహ్మద్ అష్ఫాక్

బళ్లారి సిటీ, జూన్ 5: నీట్ 2024 జాతీయ స్థాయి మెడికల్ ప్రవేశ పరీక్షల్లో బెస్ట్ కాలేజీ విద్యార్థులు సత్తాచాటారు. ప్రదీప్‌పాటిల్ 648 మార్కులు, అనిల్‌కుమార్ 647 మార్కులు, సయ్యద్ మహ్మద్ ఆష్ఫాక్(615), డెంటల్ ఎంట్రన్స్ టెస్ట్‌లో వైష్ణవి(602మార్కులు), శశిధర్(593),దర్శన్ (582), గౌరీశంకర్(570), బసమ్మ (563),సయ్యద్ః మోహబూబ్(561), అనూషా పాటిల్(539), మధుమతి(520), కమార్(516), బసవలీల(515), రుషిక(514), సుష్మ500, ప్రదీప్‌పాటిల్, అనిల్‌కుమార్, మహ్మద్ ఆష్ఫాక్ సహా 25మంది విద్యార్థులు, 400 మార్కులకు పైగా సాధించారు. ఈ విద్యార్థులు కళాశాల కీర్తిని పెంచారని కళాశాల ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్‌రావ్ తెలిపారు. ఉత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులను సంస్థ అధ్యక్షులు కోనంకి రామప్ప, ఉపాధ్యక్షులు కోనంకి తిలక్‌కుమార్, కార్యదర్శులు శ్రీనివాసులు, రామరాయుడు, కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్‌రెడ్డి, సిబ్బంది అభినందించారు.

విజయభేరీ మోగించిన శ్రీ చైతన్య కాలేజీ విద్యార్థులు



చేతన్ కడెమరద్ | పాణ్యం శ్రీదత్త | శంభులింగయ్య | మనోజ్ | మహ్మద్‌పాయిజాన్ | బి,యు.కార్తీక్ | అభినవ్

బళ్లారి సిటీ, జూన్ 5: జాతీయ అర్హత ప్రవేశ పరీక్షల్లో (నీట్) ఈ సంవత్సరం శ్రీ చైతన్య కాలేజీ విద్యార్థులు కళాశాల ఖ్యాతిని పెంచారని కాలేజీ పాలక మండలి తరపున రాధాకృష్ణ తెలిపారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఆయన అభినందించారు. నీట్‌లో మహ్మద్ ఫైయాజాన్ 720మార్కులకు గాను 665మార్కులు, మనోజ్ 660, అభినవ్ 647, కార్తిక్ 646, సంగమేశ్ బారికర్ 640, పాణ్యం శ్రీదత్త 638,బి,యు, కార్తీక్ 636, సుదీప్‌పాటిల్ 621, పూజ 620, శంభలింగయ్య 619, సూర్యకిరణ్ 615,వరన్‌గౌడ 615, చేతన్ కడెమరద్ 612, సంతోష్‌కుమార్ 608 మార్కులు సాధించారు.

రాయచూరులో... ఘనంగా పర్యావరణ దినోత్సవం



మాట్లాడుతున్న జిల్లా న్యాయాధికారి జగదీశ్వర్

రాయచూరు, జూన్ 5 : పెరుగుతున్న ఉష్ణోగ్రతలను తట్టుకునేందుకు ప్రతిఒక్కరు మొక్కలు నాటాలని జిల్లా మొదటి తరగతి ఫాస్ట్‌ట్రాక్ న్యాయాధికారి ఎం.జగదీశ్ అన్నారు. పర్యావరణ పరిరక్షణను ప్రతిఒక్కరు తమ కనీస బాధ్యతగా గుర్తించాలని కోరారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా న్యాయప్రాధికార ఆధ్వర్యంలో నూతన న్యాయాలయనిర్మాణ ప్రాంగణం వద్ద ఆయన బుధవారం మొక్కలు నాటారు. పర్యావరణ పరిరక్షణపై దృష్టి సారించాలని కోరారు.

మొక్కలు పెంచండి

కంప్లి, జూన్ 5 : గ్రామాల్లో, పట్టణాల్లో ప్రతి ఒక్కరు తమ చుట్టూ వున్న ఖాళీ ప్రాంతంలో మొక్కలను పెంచి పరిసరాలను సంరక్షించాలని జిల్లా శిశు సంక్షేమ సీఈవో రామకృష్ణ నాయక్ పేర్కొన్నారు. కంప్లి షుగర్ ఫ్యాక్టరీలో అంగన్‌వాడీ కేంద్రంలో ఆయన మొక్కలను నాటే కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొక్కలు, చెట్లు వుండటం వల్ల సకాలంలో వర్షాలు కురిసి మంచి ఆరోగ్యం లభిస్తుందన్నారు. అనంతరం విజయ ప్రాథమిక పాఠశాలలో పరిసరాల దినోత్సవం సందర్భంగా మొక్కలు నాటారు. అందులో సీఆర్పీ పండితారాధ్య మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం ప్రభాకర్, కిషోర్, శేఖర్, రేణుక, గౌరమ్మ, నాగరాజు, రెడ్డి, పాఠశాల అభివృద్ధి కమిటీ అధ్యక్షులు ఆది, సూపర్‌వైజర్ లతీఫా బేగమ్, కార్యకర్తలు ఉలిగమ్మ తదితరులు పాల్గొన్నారు.



షుగర్ ఫ్యాక్టరీలోని అంగన్‌వాడీ కేంద్రంలో మొక్కలు నాటుతున్న మహిళా శిశు సంక్షేమ జిల్లా సీఈవో రామకృష్ణ నాయక్

హోసూరు జోన్

ఎన్నేకోల్ డ్యాం కాలువలను పరిశీలించిన కలెక్టర్



కాలువలను స్వయంగా పరిశీలిస్తున్న కలెక్టర్ కె.ఎం.సరయు

హోసూరు(కృష్ణగిరి), జూన్ 5: కృష్ణగిరి జిల్లా కావేరిపట్టం పంచాయతీ పరిధిలోని మెల్కోటాయి ప్రాంతంలో జలవనరుల శాఖ ఆధ్వర్యంలో రూ.233.34 కోట్లతో చేపట్టిన కుడి, ఎడమ కాల్వలు, ట్యాంక్, బ్రిడ్జి పనులను బుధవారం కలెక్టర్ కె.ఎం.సరయు పరిశీలించారు. కృష్ణగిరి సర్కిల్‌కు కుడి, ఎడమ వైపు నుంచి దక్షిణ పెన్నా నది నుంచి వరద సీజన్‌లో 72 కిలోమీటర్ల దూరం మేర ఎన్నేకల్ ఆనకట్టకు కెనాల్ కటింగ్ పనులు కొనసాగుతున్నాయి. ఎన్నేకల్ ఆనకట్ట కుడి వైపున దాదాపు 50.65 కిమీ ఎడమ వైపు 22.67 కి.మీ మొత్తం 73.32 కి.మీ ప్రధాన కాలువలు, ట్యాంకు వంతెనల నిర్మాణాలు కొనసాగుతున్నాయి. కుడి కాలువకు 207.59 మిలియన్ క్యూబిక్ అడుగులు, ఎడమ కాల్వకు 161.00 మిలియన్ క్యూబిక్ అడుగులతో మొత్తం 368.59 మిలియన్ క్యూబిక్ అడుగుల నీరు అందించేలా కాలువ రూపకల్పన చేశారు. తుంబహళ్లి డ్యామ్ ధర్మపురి జిల్లాలో ఎన్నేకోల్ డ్యామ్ కుడికాలువలో ఇప్పటివరకు 45 శాతం పనులు పూర్తయ్యాయి. ఈ పథకం ద్వారా కృష్ణగిరి, ధర్మపురి జిల్లాలో మొత్తం 3,408 ఎకరాలకు సాగునీరు అందనుంది. తద్వారా సుమారు 30వేల మెట్రిక్ టన్నుల పంటల అదనపు దిగుబడి సాధ్యమని అంచనా వేస్తున్నారు. కలెక్టర్ వెంట జలవనరుల శాఖ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ సెందిల్‌కుమార్, అసిస్టెంట్ ఇంజనీర్ సయ్యద్ జహీరుద్దీన్, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఘనంగా పర్యావరణ దినోత్సవం



స్వచ్ఛతా అభియాన ప్రారంభంలో మేయర్ సత్య తదితరులు

హోసూరు, జూన్ 5: ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని హోసూరులో బుధవారం జరుపుకున్నారు. చెత్త, ప్లాస్టిక్ వ్యర్థ పదార్థాలను తొలగించి స్వచ్ఛతా కార్యక్రమాన్ని మేయర్ సత్య ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ కాలుష్య రహిత వాతావరణం కోసం పర్యావరణాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం, హోసూరు పీపుల్స్ మూవ్‌మెంట్ ఇతర స్వచ్ఛంద సంస్థల తరపున పచ్చదనం ఆవశ్యకతను తెలిపేలా మొక్కలు నాటే కార్యక్రమం, స్వచ్ఛతా అబియాన నిర్వహిస్తున్నామన్నారు. హోసూరులో అతిపెద్ద నీటి వనరుగా ఉన్న రామనాయకన్ సరస్సు పరిసర ప్రాంతాల్లో పెద్ద ఎత్తున పేరుకుపోయిన చెత్తాచెదారం, ప్లాస్టిక్ వ్యర్థాలను మేయర్ సత్య, డిప్యూటీ మేయర్ ఆనందయ్య నేతృత్వంలో తొలగించారు.

పెరిగిన వంకాయ ధరలు - రైతుల హర్షం



హోసూరు, జూన్ 5: హోసూరు ప్రాంతాల్లో రెండు రోజులుగా వంకాయల ధరలు క్రమేపీ పెరగడంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. నాలుగైదు రోజులక్రితం దాకా కిలో రూ.10-15వరకు ఉండగా, బుధవారం కిలో రూ.50 ధర పలికింది. చాలారోజుల తర్వాత వంకాయకు ధరలు పెరగడంపై రైతుల్లో ఆనంద ం వ్యక్తం అవుతోంది.

అర్థం లేని విమర్శలకు ఓటుతో గుణపాఠం



మాట్లాడుతున్న రాయచూరు నూతన ఎంపీ కుమార్ నాయక్

రాయచూరు, జూన్ 5 : లోకసభ ఎన్నికల్లో రాయచూరు స్థానం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసిన తనను స్థానికేతరుడు, వలసవాది అంటు విమర్శలు గుప్పించిన వారికి ప్రజలు ఓటుతో గుణపాఠం నేర్పారని రాయచూరు ఎంపీ జీ కుమార్ నాయక్ అన్నారు. గెలుపు అనంతరం నగరంలోని విలేఖరులతో ఇష్టాగోష్టిగా మాట్లాడిన కుమార్ నాయక్, తనకు రాయచూరు జిల్లాతో ఎన్నేళ్ల నుంచి అనుబంధం ఉందని జిల్లాధికారిగా జిల్లా ప్రత్యేక కార్యదర్శిగా ఈ ప్రాంత ప్రజలకు సేవలందించినట్లు గుర్తు చేశారు. ఇక్కడి సమస్యల పట్ల సంపూర్ణమైన అవగాహన ఉందని సమస్యలను చట్టసభల్లో ప్రభుత్వం దృష్టికి తీసుకురావడం ద్వారా అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. రాయచూరుకు ఎయిమ్స్ ఏర్పాటుకు సంబంధించి తాను తొలి ప్రాధాన్యత క్రమంలో కృషి చేస్తానన్నారు.

కంప్లిలో టీడీపీ అభిమానుల ర్యాలీ



కంప్లి, జూన్ 5 : చంద్రబాబునాయుడు భారీ మెజార్టీతో గెలవడంతో కంప్లి పట్టణంలో టీడీపీ అభిమానులు పలు దేవాలయాల్లో ప్రత్యేక పూజలు చేపట్టారు. అనంతరం చంద్రబాబునాయుడు చిత్రపటంతో భారీ ఊరేగింపు నిర్వహించారు. తెలుగు దేశం జెండాలు చేతపట్టి ర్యాలీలో పాల్గొన్నారు. ర్యాలీలో గోపాల కృష్ణ, బట్ట ప్రసాద్, అచ్యుతవర్మ, జయప్రకాష్, కిషోర్, రాజేష్, చల్లా రమేష్, కేశవ, సత్యనారాయణ, నాగరాజు, రవి, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

నేటి ప్రముఖులు

పోర్ట్రైట్ ఆర్టిస్ట్ కే.శే. శంకరనారాయణ కాంచ్...

డాక్టర్ మాస్తి వెంకటేశ అయ్యంగార్ (జయంతి, వర్ధంతి)



ప్రముఖ కన్నడ రచయిత, జ్ఞానపీఠ పురస్కార గ్రహీత మాస్తి వెంకటేశ అయ్యంగార్ 1891 జూన్ 6న కర్ణాటక రాష్ట్రం కోలారు జిల్లా మాలూరు తాలూకా మాస్తి గ్రామంలో జన్మించారు. చిన్నకథల రచనలో ప్రసిద్ధులు, కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కారం, మైసూరు రాజుతో సత్కారం అందుకున్నారు. 'శ్రీనివాస' కలం పేరిట రచనలు చేశారు. 'మాస్తి కన్నడద ఆస్తి' (మాస్తి కన్నడకు ఆస్తి) అనే సూక్తి బహుళ ప్రచారం పొందింది. 123కుపై కన్నడ పుస్తకాలు, 17 ఆంగ్ల పుస్తకాలు రచించారు. 1986 జూన్ 6న కన్నుమూశారు. ఇలా జయంతి, వర్ధంతి ఒకే తేదీన రావడం కాకతాళీయం.

సునీల్‌దత్ (జయంతి)



'పద్మశ్రీ' గ్రహీత సునీల్‌దత్ 1929 జూన్ 6న జన్మించారు. అసలుపేరు బాల్‌రాజ్ దత్. హిందీ సినీ నటుడు, నిర్మాత, దర్శకుడు. కాంగ్రెస్ పార్టీలో చేరి రాజకీయాల్లోనూ సత్తా చాటారు. 1957లో 'మదర్ ఇండియా' సినిమాతో పేరొందారు. బాంబే షెరిఫ్‌గా వ్యవహరించారు. అనంతరం బాంబే నార్త్‌వెస్ట్ నుంచి ఐదు సార్లు ఎంపీగా గెలుపొందారు. 2004-05 మధ్యన కేంద్ర క్రీడలు, యువజనుల శాఖ మంత్రిగా వ్యవహరించారు. నాలుగు దశాబ్దాల సినీ సేవలకు ఫిల్మ్‌ఫేర్ లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్ అవార్డు పొందారు. 2005 మే 25న కన్నుమూశారు. కాగా ఆయన కుమారుడు సంజయ్ దత్ కూడా నటుడిగా పేరొందారు.

డి.రామానాయుడు (జయంతి)



తెలుగు సినీ నిర్మాత, 'పద్మభూషణ్' గ్రహీత దగ్గుబాటి రామానాయుడు 1936 జూన్ 6న ప్రకాశం జిల్లా కారంచేడులో జన్మించారు. సురేశ్ ప్రొడక్షన్స్ సంస్థాపకులు. ల్యాబ్, రికార్డింగ్ సదుపాయాలు, డిస్ట్రిబ్యూషన్, ఎగ్జిబిషన్, పోస్టర్స్ ప్రింటింగ్, గ్రాఫిక్ యూనిట్ ఇలా అన్ని విభాగాలు ఉండడం ప్రత్యేకత. నిర్మాత గానే కొన్ని సినిమాలలో కూడా ప్రత్యేక పాత్రలలో నటించి మెప్పించారు. దాదా సాహెబ్ ఫాల్కే, రఘుపతి వెంకయ్య అవార్డు, ఫిల్మ్ ఫేర్ లైఫ్‌టైమ్ అచీ వ్‌మెంట్ అవార్డు అందుకున్నారు. 1991లో స్వచ్ఛంద సంస్థ ఏర్పాటు చేసి సమాజసేవ చేశారు. 13 భారతీయ భాషలలో 150కుపైగా సినిమాలు తీసి గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్సులో చోటు దక్కించుకున్నారు. తిరుపతిలోని వెంకటేశ్వర యూనివర్సిటీ నుంచి గౌరవ డాక్టరేట్ అందుకున్నారు. గుంటూరు జిల్లా బాపట్ల నుంచి ఎంపీగా ఎన్నికయ్యారు. 2015 ఫిబ్రవరి 18న కన్నుమూశారు.

వీరభద్రరావు (జయంతి)



సుత్తి వీరభద్రరావుగా పేరొందిన మామిడిపల్లి వీరభద్రరావు 1947 జూన్ 6న తూర్పు గోదావరి జిల్లాలో జన్మించారు. తెలుగులో పేరొందిన కమెడియన్‌గా, క్యారెక్టర్ నటుడిగాను పేరొందారు. 1970, 80ల లో రేడియో, నాటకాలలో రాణించారు. విజయ వాడ రేడియోకేంద్రంగా ఎన్నో నాటకాలలో పాల్గొన్నారు. 'నాలుగు స్తంభాలాట' సినిమాతో ఎంతో పేరొం దారు. దర్శకుడు జంధ్యాల గారి సినీబృందంలో ఒకరు. 200కుపైగా సినిమాలలో నటించారు. తెలుగు నాటకా లకు సంబంధించి ఆయన సొంతంగా ప్రైవేట్ లైబ్రరీని కలిగి ఉండడం సాహిత్యంపై ఆయన అభిమానం తెలుస్తోంది. 41వ యేట 1988 జూన్ 30న కన్నుమూశారు.

అజింక్య రహానె (పుట్టినరోజు)



అజింక్య మధుకర్ రహానె 1988 జూన్ 6న మహా రాష్ట్ర లోని అహ్మద్‌నగర్ జిల్లాలో జన్మించారు. టెస్ట్ క్రికెట్‌లో భారతజట్టు వైస్ కేప్టెన్‌గా వ్యవహరించారు. ప్రస్తుతం ముంబై లోని రంజీ ట్రోఫీకి కేప్టెన్‌గా ఉన్నారు. అలాగే ఐపీఎల్‌లో చెన్నై సూపర్ కింగ్స్ తరఫున ఆడుతున్నారు. రైట్ హ్యాండెడ్ బ్యాట్స్‌మన్, ఆఫ్‌స్పిన్ బౌలింగ్ ప్రత్యేకం. ఆయన సారథ్యంలో ఆస్ట్రేలియాలో 2020-21 బోర్డర్ గవాస్కర్ ట్రోఫీని ఇండియా కైవశం చేసుకుంది. 2020లో మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా 'ముల్లా మెడల్' అందుకున్న తొలి క్రికెటర్. 2023 ఐపీఎల్ ఎడిషన్‌లో సీఎస్‌కే జట్టు తరఫున రాణించారు. బెస్ట్ ఇండియాస్ ఓవర్సీస్ ప్లేయర్‌లో ఒకరిగా నిలిచారు.

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత



మణిపాల్ ఆవరణలో జాగృతి



అంజలి పాఠశాలలో జాగృతిలో ఉపాధ్యాయులు తదితరులు

బెంగళూరు, జూన్ 5 (ఆంధ్రజ్యోతి): పర్యావరణ పరిరక్షణ అందరిబాధ్యత అని మణిపాల్ ఎడ్యుకేషనల్ రిజిస్ట్రార్ డాక్టర్ హెచ్‌ఎస్ బల్లాల్ అభి ప్రాయపడ్డారు. మాహె క్యాంపస్‌లో బుధవారం మొక్కలు నాటారు. సిబ్బందితోపాటు విద్యార్థులు పాల్గొన్నారు. మాహె ప్రాంగణంలో మొక్కలు నాటడంతోపాటు అవగాహనా ర్యాలీ జరిపారు. ఇక మంత్రి మాల్ యాజమాన్యం 500 మొక్కలను పంపిణీ చేశారు. గ్రీన్‌వుడ్ ఇంటర్నేషనల్ స్కూల్‌లో విద్యార్థులకు పర్యావరణంపై అవగాహన కల్పించారు. డ్రాయింగ్ పోటీలతోపాటు మొక్కలు నాటే విధానం నిర్వహించినట్టు ట్రస్టీ నీరూ అగర్వాల్ తెలిపారు. ఇక సౌందర్య విద్యాసంస్థ విద్యార్థులు హావనూరు లే అవుట్‌లో 2వేల మొక్కలను నాటారు. విద్యార్థులకు మొక్కలను పంపిణీ చేశారు. సౌందర్య విద్యాసంస్థ ఫౌండర్ సౌందర్య మంజప్ప, ఎండీ సునితా మంజప్పలు పాల్గొన్నారు. గాంధీ కృషి విజ్ఞానకేంద్రం వ్యవసాయ విశ్వవిద్యాలయం చాన్స్‌లర్ ఎస్‌వీ సురేశ్ ఆధ్వర్యంలో హెబ్బాళ్‌లోని పాఠశాలలో విద్యార్థులకు అవగాహనా సదస్సు నిర్వహించి మొక్కలు నాటారు. అలాగే బెంగళూరు సుంకద కట్టె లోని అంజలి కాన్వెంట్ అండ్ నైటింగేల్ హైస్కూల్ ఆధ్వర్యంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం ఆచరించారు. సంస్థ కార్యదర్శి ఎంఎస్ సరళ మొక్కలు నాటారు. ప్రిన్సిపాల్ డాక్టర్ బీ కృష్ణేగౌడ అధ్యక్షత వహించి పర్యా వరణ ప్రాధాన్యతను వివరించారు. సుమారు 2కిలోమీటర్ల మేర జాగృతి ర్యాలీ నిర్వహించారు. ఇదే సందర్భంగా 2023-24లో ఎస్‌ఎస్‌ఎల్‌సీలో వందశాతం ఫలితాలు సాధించిన విద్యార్థులను, ఉపాధ్యాయ బృందాన్ని అభినందించారు.



మంత్రి స్క్వేర్‌లో మొక్కల పంపిణీ

ట్రెక్కింగ్ బాధితుల రక్షణ కోసం నోడల్ టీమ్

బెంగళూరు, జూన్ 5 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రానికి చెందిన 18మంది హిమాలయన్ వ్యూ ట్రెక్కింగ్‌కు వెళ్లి వాతావరణ మార్పులతో ఇరుక్కున్న నేపథ్యంలో వారి రక్షణకోసం ప్రభుత్వం సిద్ధమైంది. ఉత్తరాఖండ్‌లోని హిమాలయ పర్వత శ్రేణిలో చిక్కుకున్నవారిని రక్షించేందుకు రాష్ట్రప్రభుత్వం నోడల్‌టీమ్‌ను ఏర్పాటు చేసింది. రెవెన్యూశాఖ మంత్రి కృష్ణబైరేగౌడ నేతృత్వంలో కమిటీ ఏర్పాటు చేసినట్టు రెవెన్యూశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ రశ్మి మహేశ్ బుధవారం తెలిపారు. రాష్ట్రం నుంచి 18మంది వెళ్లగా నలుగురు మృతి చెందారు. మిగిలినవారికోసం గాలింపులు చేపట్టామన్నారు. మే 29న ఉత్తరకాశి నుంచి 35 కిలోమీటర్ల దూరంలోని పర్వతారోహణకు 22మంది ట్రెక్కింగ్‌కు బయల్దేరారు. మనేరియా హిమాలయన్ వ్యూ ట్రెక్కింగ్ ఏజెన్సీ వీరిని పంపింది. బృందంలో 18మంది కన్నడిగులు, ఒక మహారాష్ట్రవాసికి ముగ్గురు స్థానికులు గైడ్‌లుగా ఉన్నట్టు ఉత్తర కాశి జిల్లా అధికారి మెహర్బన్‌సింగ్ బిస్త్ తెలిపినట్టు సమాచారం. మృతిచెందినవారు ఎవరనేది కూడా గుర్తించలేదని జిల్లా ఎన్‌డీ ఆర్‌ఎఫ్ బృందాలు సహాయక చర్యలు కొనసాగిస్తున్నాయి. రక్షణకోసం ఇండియన్ ఆర్మీ హెలికాప్టర్ సాయం కోరినట్టు తెలిపారు. ముఖ్యమంత్రి సిద్దరామయ్య ఈమేరకు మీడియాతో మాట్లాడుతూ ట్రెక్కింగ్‌కు వెళ్లినవారిలో నలుగురు మృతి చెందారని, మిగిలినవారి రక్షణకోసం మంత్రి కృష్ణబైరేగౌడ నేతృత్వంలో డెహ్రాడూన్‌కు బయల్దేరారన్నారు. మంగళవారం ఉదయం ట్రెక్కింగ్‌కు వెళ్లారని గమ్యస్థానం చేరుకుని వెనుతిరిగి వస్తుండగా మధ్యాహ్నం 2 గంటలకు భారీ గాలులతోపాటు వాతావరణంలో మార్పులు చోటు చేసుకోవడంతో ఇరుక్కున్నారన్నారు. కన్నడిగులు ప్రమాదంలో చిక్కుకున్నట్టు రాత్రి పొద్దుపోయాక సమాచారం అందడంతో బుధవారం ఉద యమే అప్రమత్తం చేశామన్నారు. ఉత్తరాఖండ్ ప్రభుత్వం, ఇండియన్ మౌంటె నీర్స్ సమాఖ్య, కేంద్రప్రభుత్వ సాయంతో కన్నడిగులందరినీ వాపసు తీసు కొచ్చేందుకు కట్టుబడ్డామన్నారు. స్థానిక అధికారులు ప్రైవేట్ ఏజెన్సీల ద్వారా సహాయక చర్యలు కొనసాగుతున్నాయన్నారు. రక్షణకోసం 2 చీతా హెలి కాప్టర్‌లు, 3 ఇండియన్ ఆర్మీ హెలికాప్టర్‌లు, 4 హెలిమొబైల్ హెలికాప్టర్‌లను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశామన్నారు. ఇప్పటికే మంత్రి డెహ్రాడున్‌కు చేరుకున్నారన్నారు.

సామాజిక మార్పు దిశగా అన్నమయ్య సంకీర్తనలు

బెంగళూరు, జూన్ 5 (ఆంధ్రజ్యోతి): సామాజిక మార్పుల గురించి భక్తి, ఆధ్యాత్మికత ద్వారా ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చేలా అన్నమాచార్యుల సంకీర్తనలు ఉన్నాయని మైసూరు ఓపెన్ యూనివర్సిటీ వైస్ చాన్స్‌లర్ శరణప్ప విహలసె అభిప్రాయపడ్డారు. బుధవారం మైసూరు యూనివర్సిటీ తెలుగు విభాగంలో అన్నమాచార్య జయంతి వేడుకలు జరిపారు. రిజిస్ట్రార్ కేపీ ప్రవీణ్, డీన్ ప్రొఫెసర్ లక్ష్మి, ప్రొఫెసర్ హెచ్ విశ్వనాథ్‌లు ముఖ్యులుగా పాల్గొన్నారు. తెలుగు విభాగాధిపతి ఎం రామనాథనాయుడు ఆధ్వర్యంలో ఏర్పాటైన కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు. వీసీ శరణప్ప మాట్లాడుతూ కుల వ్యవస్థ నిర్మూలన, సమానత్వంకోసం పాటుపడిన తొలి సంఘసంస్కర్త అన్నమయ్య అన్నారు. అధ్యాపకులు రామనాథనాయుడు మాట్లాడుతూ తెలుగు విభాగానికి గోల్డ్‌మెడల్ ఇచ్చేందుకు లక్ష రూపాయలు ప్రకటించారు. అత్యధికమార్కులు సాధించిన విద్యార్థులకు ఇస్తామన్నారు. అన్నమయ్య జీవిత చరిత్ర గురించి డాక్టర్ జ్యోతి శంకర్ మాట్లాడారు. నాగశేషుతో పాటు పలువురు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



అన్నమయ్య చిత్రపటానికి పుష్పాంజలి

సురపుర నుంచి కాంగ్రెస్ అభ్యర్థి రాజా గెలుపు



రాజా వేణుగోపాలనాయక్ విజయోత్సవం

బెంగళూరు, జూన్ 5 (ఆంధ్రజ్యోతి): యాదగిరి జిల్లా సురపుర శాసనసభకు జరిగిన ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి రాజా వేణు గోపాలనాయక్ గెలుపు సాధించారు. ఎమ్మెల్యే రాజా వెంకటప్పనాయక్ మృతితో ఉప ఎన్నిక జరిగింది. బీజేపీ అభ్యర్థి రాజు గౌడకు 96,566 ఓట్లు రాగా కాంగ్రెస్ అభ్యర్థి రాజావేణుగోపాల నాయక్‌కు 1,14,886 ఓట్లు దక్కాయి. 18,320 ఓట్ల ఆధిక్యంతో రాజా గెలుపొందారు. రాజావేణు గోపాల నాయక్‌కు సీఎం సిద్దరామయ్య, డీసీఎం డీకే శివకుమార్‌తోపాటు పలువురు ఫోన్ చేసి అభినందించారు.

గీతం చైర్మన్ భరత్ విజయంపై సంబరాలు



కేక్ కట్ చేస్తున్న అభిమానులు

దొడ్డబళ్ళాపుర, జూన్ 5: గీతం యూనివర్సిటీ చైర్మన్ భరత్ లోక్‌సభ ఎన్నికల్లో విజయం సాధించడంపై దొడ్డబళ్లాపురలో సంబరాలు చేసుకున్నారు. ఆంధ్రప్రదేశ్‌లో తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు చంద్రబాబునాయుడు, జనసేన వ్యవస్థాపకుడు పవన్‌కల్యాణ్ కూటమి భారీ విజయంపై అభిమానులు సంతోషం వ్యక్తం చేశారు. దొడ్డబళ్లాపురలోని రఘునాథపుర రాశిలే అవుట్‌లో నివసిస్తున్న అమలాపురం వాసి పెద్దరాజు నేతృత్వంలో సంబరాలు చేసుకున్నారు. బాణసంచా కాల్చి సంతోషం వ్యక్తం చేశారు. కేక్ కట్‌చేసి పంచిపెట్టారు. గీతం యూనివర్సిటీ చైర్మన్ భరత్ విజయం సంతోషంగా ఉందన్నారు. భరత్ మామ బాలకృష్ణ హిందూపురంలోనూ, తోడల్లుడు నారా లోకేశ్ మంగళగిరిలో విజయం సాధించడంపై హర్షం వ్యక్తం చేశారు.

నారా లోకేశ్‌తో టీడీపీ అభిమానుల భేటీ

బొమ్మనహళ్ళి, జూన్ 5: ఆంధ్రప్రదేశ్‌లో తెలుగుదేశం పార్టీ ఘన విజయం సాధించడంపై స్థానిక హెచ్‌ఎస్‌ఆర్ లే అవుట్‌కు చెందిన టీడీపీ అభిమానులు బుధవారం ఉండవల్లిలో నారా లోకేశ్‌ను భేటీ అయ్యారు. టీడీపీ నాయకుడు, విజయసూర్య గ్రూప్ ఎండీ సాయి జయంత్‌రెడ్డి పుష్పగుచ్ఛం అందచేసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా జయంత్‌రెడ్డి మాట్లాడుతూ ఐదేళ్ల పాటు టీడీపీ అభివృద్ధికి ఎంతో కృషి చేశామని ఎట్టకేలకు ఫలితం లభించిందన్నారు. టీడీపీ ప్రభుత్వ ఏర్పాటుతో ఎంతో మందికి ఉపాధి లభించనుందన్నారు.



పుష్పగుచ్ఛం అందజేస్తున్న సాయి జయంత్‌రెడ్డి

పర్యావరణాన్ని కాపాడుకుందాం

బాగేపల్లి, జూన్ 5: పర్యావరణ సంరక్షణ మనందరి బాధ్యత అని ధర్మస్థళ గ్రామీణాభివృద్ధి సంస్థకు చెందిన ప్రవీణ్ అభిప్రాయపడ్డారు. పట్టణంలోని ప్రభుత్వ బాలుర మాదిరి ప్రాథమికోన్నత పాఠశాలలో బుధవారం ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని విద్యాశాఖ, ధర్మస్థళ క్షేమాభివృద్ధి యోజనా ట్రస్టు నేతృత్వంలో సంయుక్తంగా జాగృతి కార్యక్రమం, మొక్కల పంపిణీ చేశారు.

నీట్‌లో రాష్ట్రానికి 3 టాప్ ర్యాంకులు

బెంగళూరు, జూన్ 5 (ఆంధ్రజ్యోతి): వైద్యవృత్తిలో ప్రవేశానికి జాతీయస్థాయిలో జరిపిన నీట్ 2024లో రాష్ట్రానికి చెందిన ముగ్గురు విద్యార్థులకు టాప్ ర్యాంకులు దక్కాయి. దేశవ్యాప్తంగా 67మంది 720 మార్కులతో 99.99 శాతం దక్కించుకున్నారు. రాష్ట్రం నుంచి మంగళూరు ఎక్స్‌పెర్ట్ పీయూ కళాశాలకు చెందిన అర్జున్ కిశోర్, బెంగళూరు మారతహళ్ళిలోని చైతన్య టెక్నోస్కూల్ విద్యార్థి వీ కల్యాణ్, కసవనహళ్ళి నారాయణ కో-కావేరి కళాశాల శ్యామ్‌శ్రేయస్ జోసెఫ్‌లకు 720 మార్కులు దక్కాయి. టాప్ 100 ర్యాంకులు సాధించినవారిలో రాష్ట్రానికి చెందిన ఆరుగురు విద్యార్థులు ఉన్నారు. టాప్‌ర్యాంకర్ అర్జున్ కిశోర్ మైసూరు గోకులం నివాసి. మైసూరు మెడికల్ కళా శాల ఫార్మకాలజీ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ కిశోర్, మైసూరు క్రాగోకేర్ హాస్పిటల్ సీనియర్ గైనకాలజిస్ట్‌ల కుమారుడు అర్జున్. సంజనా సంతోష్‌కట్టి జనరల్ మెరిట్ విభాగంలో 715 మార్కులతో 255వ ర్యాంకును సాధించారు. 710 మార్కులతో ఉత్సవ్ 533వ ర్యాంకును, 705 మార్కులతో విఘ్నేశ్ 1114 ర్యాంకును సాధించారు.

ఇక బెంగళూరు అలెన్ విద్యార్థి శైలజా 720 మార్కులకు 720 సాధించినట్టు సౌత్ ఇండియా జోనల్ హెడ్ మహేశ్‌యాదవ్ ప్రకటించారు. జాతీయ స్థాయిలో 1వర్యాంకును సాధించడం సంతోషంగా ఉందన్నారు. 710 మార్కులతో ఐదు ఉత్తమర్యాంకులు వచ్చాయని 700 పై మార్కులతో 22మంది అర్హత సాధించారని మహేశ్ యాదవ్ తెలిపారు.



అలెన్ విద్యార్థి శైలజ

ఆకాశ్ నుంచి 21మందికి ర్యాంకులు

నీట్ పరీక్షల్లో ఆకాశ్ విద్యాసంస్థ నుంచి 21మందికి ర్యాంకులు వచ్చినట్టు సంస్థ ప్రతినిధులు ప్రకటించారు. పద్మనాభ్ మీనన్ 716 మార్కులతో 74వ ర్యాంకును, పీ నందన్ 715 మార్కులతో 173వ ర్యాంకును, ప్రీతమ్ ఆర్‌పి 715 మార్కులతో 141వ ర్యాంకును, సాన్వి జైన్ 189వ ర్యాంకును, తృప్తి జీఎం 334 ర్యాంకును, ఖుషి 354వ ర్యాంకును సాధించారన్నారు. ఎంబీబీఎస్, బీడీఎస్, ఆయుష్ కోర్సుల్లో ప్రవేశానికి జాతీయస్థాయిలో ఉత్తమ ర్యాంకులు సాధించడం సంతోషంగా ఉందని అకడమిక్ హెడ్ ధీరజ్‌కుమార్ మిశ్రా తెలిపారు.



ఆకాశ్ విద్యార్థుల బృందం

ప్రజాతీర్పును గౌరవిస్తాం : ఎమ్మెల్యే

బంగారపేట, జూన్ 5: ప్రజాస్వామ్య ప్రభుత్వంలో ప్రజల తీర్పును గౌరవిస్తామని రాష్ట్ర నగర మౌలిక సదుపాయాల అభివృద్ధి మండలి అధ్యక్షుడు, ఎమ్మెల్యే ఎస్ఎన్ నారాయణస్వామి పేర్కొన్నారు. బుధవారం పట్టణ శివారులోని ఎస్ఎన్ సిటీలో మీడియాతో మాట్లాడుతూ లోక్‌సభ ఎన్నికల్లో కోలారు ప్రజలు జేడీఎస్-బీజేపీ మైత్రి అభ్యర్థి ఎం మల్లేశ్‌బాబును ఆదరించారన్నారు. ప్రజా ప్రభుత్వంలో ప్రజలదే అంతిమ నిర్ణయమన్నారు. కేంద్రంలో పదేళ్లపాటు పాలన చేసిన ప్రధాని నరేంద్రమోదీ లోక్‌సభ ఎన్నికల్లో సున్నితమైన శ్రీరామమందిరం, హిందూ ముస్లిం అంశాలను ప్రస్తావించారన్నారు. ఈసారి మోదీ చరిష్మా పనిచేయలేదని 370-400 సీట్లు సాధిస్తామని గొప్పలు చెప్పు కున్నా పలు అంశాల కారణంగా ఆచరణలో విఫలమయ్యారన్నారు. బీజేపీకి ఈసారి ఆశించిన మెజారిటీ రాలేదన్నారు. కేంద్రంలో ప్రభుత్వం ఏర్పాటు చేసేందుకు ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు నాయుడు, బీహార్ సీఎం నితీశ్‌కుమార్‌ల మద్దతు కోరారన్నారు. ఉత్తర, ఈశాన్య ప్రాంతాల ప్రజలు ఈసారి బీజేపీకి గట్టి షాక్ ఇచ్చారన్నారు. జేడీఎస్‌తో చేతులు కలపడంతోనే 17 సీట్లు సాధించా రన్నారు. కోలారు జిల్లాలో బీజేపీ, జేడీఎస్ ఒక్కటవ్వడంతో మల్లేశ్‌బాబు గెలుపు సాధ్యమైందన్నారు. బంగారపేట నియోజకవర్గంలోనే 28,154 ఓట్లు ఎక్కువగా పొందా రన్నా రు. శాసనసభ ఎన్నికలకు లోక్‌సభ ఎన్నికలకు వ్యత్యాసం ఉంటుందని, అదే రీతిన బీజేపీ, జేడీఎస్ వేర్వేరుగా పోటీ చేసి ఉంటే ఎక్కువ లీడ్ సాధ్యమయ్యేది కాదన్నారు.

కాగేరికి అత్యధికం... ఖర్గే అల్లుడికి అత్యల్పం

బెంగళూరు, జూన్ 5 (ఆంధ్రజ్యోతి): లోక్‌సభ ఎన్నికల్లో ఉత్తరకన్నడ స్థానం నుంచి పోటీ చేసిన శాసనసభ మాజీ స్పీకర్ విశ్వేశ్వర హెగ్డేకాగేరికి అత్యధిక మెజారిటీ సాధ్యమైంది. 3,37,428 ఓట్ల అధిక్యత లభించింది. రెండోస్థానంలో మండ్య జేడీఎస్ అభ్యర్థి కుమారస్వామికి 2,84,620 ఓట్ల ఆధిక్యత లభించింది. మూడో స్థానంలో బెంగళూరు దక్షిణ బీజేపీ అభ్యర్థి తేజస్వి సూర్యకు 2,77,083 ఓట్ల ఆధిక్యత సాధ్యమైంది. ఇక రాష్ట్రంలోనే ప్రతిష్ఠాత్మకం అనిపించిన బెంగళూరు గ్రామీణ బీజేపీ అభ్యర్థి డాక్టర్ సీఎన్ మంజునాథ్‌కు 2,68,094 ఓట్లు మెజారిటీ సాధించారు. ఇక బెంగళూరు ఉత్తర అభ్యర్థి శోభాకరంద్లాజెకు 2,59,476 ఓట్లు ఆధిక్యత దక్కింది. ఉడుపి-చిక్కమగళూరు బీజేపీ అభ్యర్థి కోట శ్రీనివాసపూజారికి 2,59,175 ఓట్ల ఆధిక్యత సాధ్యమైంది. ఇక శివమొగ్గ బీజేపీ అభ్యర్థి బీవై రాఘవేంద్ర 2,43,715 ఓట్లు మెజారిటీ సాధించారు. ఇక అత్యల్ప మెజారిటీ కలబురగి నుంచి పోటీ చేసిన కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే అల్లుడు రాధాకృష్ణ దొడ్డమనికి 27,205 ఓట్లు అధికంగా నమోదయ్యాయి.

నియోజకవర్గం	విజేత	పార్టీ	ఓట్లు	మెజారిటీ	ప్రత్యర్థి
1. బెంగళూరు ఉత్తర	శోభాకరంద్లాజె	బీజేపీ	9,86,049	2,59,476	రాజీవ్‌గౌడ (కాంగ్రెస్)
2. బెంగళూరు దక్షిణ	తేజస్వి సూర్య	బీజేపీ	7,50,830	2,77,083	సౌమ్యారెడ్డి (కాంగ్రెస్)
3. బెంగళూరుసెంట్రల్	పీసీ మోహన్	బీజేపీ	6,58,915	32,707	మన్సూర్ అలీఖాన్ (కాంగ్రెస్)
4. బెంగళూరుగ్రామీణ	డాక్టర్ మంజునాథ్	బీజేపీ	10,79,002	2,69,649	డీకే సురేశ్ (కాంగ్రెస్)
5. చామరాజనగర	సునిల్‌బోస్	కాంగ్రెస్	7,51,671	1,88,706	బాలరాజు (బీజేపీ)
6. చిత్రదుర్గ	గోవింద కారజోళ	బీజేపీ	6,84,890	48,121	వీఎన్ చంద్రప్ప (కాంగ్రెస్)
7. చిక్కబళ్ళాపుర	డాక్టర్ కే సుధాకర్	బీజేపీ	8,22,619	1,63,460	రక్షా రామయ్య (కాంగ్రెస్)
8. దక్షిణకన్నడ	కేప్టెన్ బ్రిజేశ్ చౌట	బీజేపీ	7,64,132	1,49,208	పద్మరాజ్ పూజారి (కాంగ్రెస్)
9. హాసన్	శ్రేయస్ పటేల్	కాంగ్రెస్	6,72,988	42,649	ప్రజ్వల్ రేవణ్ణ (జేడీఎస్)
10. మైసూరు	యదువీర్	బీజేపీ	7,95,503	1,39,262	ఎం.లక్ష్మణ (కాంగ్రెస్)
11. తుమకూరు	వీ సోమణ్ణ	బీజేపీ	7,20,946	1,75,954	ముద్దహనుమేగౌడ (కాంగ్రెస్)
12. ఉడుపి-చిక్కమగళూరు	కోట శ్రీనివాసపూజారి	బీజేపీ	7,32,234	2,59,175	జయప్రకాశ్ హెగ్డే (కాంగ్రెస్)
13. శివమొగ్గ	రాఘవేంద్ర	బీజేపీ	7,78,721	2,43,715	గీతా శివరాజ్ (కాంగ్రెస్)
14. దావణగెరె	ప్రభా మల్లికార్జున్	కాంగ్రెస్	6,33,059	26,094	గాయత్రి సిద్దేశ్వర్ (బీజేపీ)
15. హావేరి	బసవరాజ్ బొమ్మై	బీజేపీ	7,05,538	43,513	ఆనందమఠ (కాంగ్రెస్)
16. ఉత్తరకన్నడ	విశ్వేశ్వరహెగ్డే కాగేరి	బీజేపీ	7,82,495	3,37,428	అంజలి నింబాల్కర్ (కాంగ్రెస్)
17. బళ్ళారి	ఈ తుకారాం	కాంగ్రెస్	7,30,845	98,992	శ్రీరాములు (బీజేపీ)
18. రాయచూరు	కుమార్ నాయక్	కాంగ్రెస్	6,70,966	79,781	రాజా అమరేశ్వరనాయక (బీజేపీ)
19. బీదర్	సాగర్ ఖండ్రె	కాంగ్రెస్	6,66,317	1,28,875	భగవంత్ ఖూబా (బీజేపీ)
20. ధారవాడ	ప్రహ్లాద్‌జోషి	బీజేపీ	7,16,231	97,324	వినోద్ అసోటి (కాంగ్రెస్)
21. బెళగావి	జగదీశ్‌శెట్టర్	బీజేపీ	7,62,029	1,78,437	మృణాల్ హెబ్బాళ్కర్ (కాంగ్రెస్)
22. చిక్కోడి	ప్రియాంక జార్కిహోళి	కాంగ్రెస్	7,13,461	90,834	అణ్ణాసాహెబ్ జొల్లె (బీజేపీ)
23.. బాగల్కోటె	పీసీ గద్దిగౌడర్	బీజేపీ	6,71,039	68,399	సంయుక్తాపాటిల్ (కాంగ్రెస్)
24. కలబురగి	రాధాకృష్ణ దొడ్డమని	కాంగ్రెస్	6,52,321	27,205	ఉమేశ్‌జాధవ్ (బీజేపీ)
25. విజయపుర	రమేశ్ జిగజిణగి	బీజేపీ	6,72,781	77,229	రాజు అలగూరు (కాంగ్రెస్)
26 కొప్పళ	రాజశేఖర హిట్నాల్	కాంగ్రెస్	6,63,511	46,357	బసవరాజ క్యావటూరు (బీజేపీ)
27 మండ్య	హెచ్‌డీ కుమారస్వామి	జేడీఎస్	8,51,881	2,84,620	స్టార్‌చంద్రు (కాంగ్రెస్)
28. కోలారు	మల్లేశ్‌బాబు	జేడీఎస్	6,91,481	71,388	కేవీ గౌతమ్ (కాంగ్రెస్)

చెరువులను పట్టించుకోండి



చెరువులో నిలబడి నిరసన

దొడ్డబళ్ళాపుర, జూన్ 5: ప్రపంచ పర్యావరణ దినోత్సవం రోజున చెరువులో నిలబడి అధికారుల తీరుకు వ్యతిరేకంగా గ్రామస్థులు నిరసన తెలిపారు. అర్కావతి నది పరీవాహక పరిధిలోని చెరువులు కలుషితం అవుతున్నాయని ఇందుకు అధికారులు, ప్రజా ప్రతినిధుల నిర్లక్ష్యమే కారణమని గ్రామస్థులు ఆక్రోశం వ్యక్తం చేశారు. అధికారుల వైఫల్యాన్ని ఖండిస్తూ ప్లకార్డులు ప్రదర్శిస్తూ బుధవారం నిరసన తెలిపారు. తాలూకాలోని దొడ్డ తుమకూరు, చిక్కతుమకూరు చెరువులు కలుషితమయ్యాయన్నారు. అర్కావతి నది పోరాట సమితి ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. గ్రామస్థురాలు గాయత్రి మాట్లాడుతూ దొడ్డబళ్ళాపుర అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ నీరు, బాశెట్టిహళ్ళి పారిశ్రామికవాడల వ్యర్థపునీరు శుద్ధీకరణ చేయకనే నేరుగా చెరువులలోకి చేరుతోందని దీంతో చుట్టుపక్కల ప్రాంతాలు కలు షితం అవుతున్నాయన్నారు. నిరసనలో ఆశా, శ్వేతా, రూపా చంద్రశేఖర్, త్రివేణి, కలావతి, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు క్రీడలు అవసరం



క్రీడా పోటీల ప్రారంభంలో ప్రముఖులు

బొమ్మనహళ్ళి, జూన్ 5: ప్రతి విద్యార్థి క్రీడల్లో పాల్గొనడం ద్వారా శారీరక, మానసిక దృఢత్వం సాధ్యమని ఎస్‌వీఆర్ కళాశాల చైర్మన్ కే వాసుదేవరెడ్డి తెలిపారు. హెచ్‌ఎస్‌ఆర్ లే అవుట్‌లోని వాజ్‌పేయ్ క్రీడామైదానంలో ఎస్‌వీఆర్ కాలేజ్ ఆధ్వర్యంలో వార్షికోత్సవంలో భాగంగా బుధవారం క్రీడాపోటీలు నిర్వహించారు. క్రికెట్, వాలీబాల్, ఫుట్‌బాల్, టెన్నిస్, రన్నింగ్, హైజంప్ తదితర పోటీలు జరిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠాలతోపాటు క్రీడలు కూడా ముఖ్యమేనన్నారు. క్రీడల్లో తరచూ పాల్గొనడం ద్వారా మానసిక ఉల్లాసం సాధ్యమన్నారు. వారి ఆసక్తికి అనుగుణంగా క్రీడల్లో విద్యార్థులను ప్రోత్సహిస్తున్నట్టు తెలిపారు. కొంతమంది విద్యార్థులు రాష్ట్రస్థాయిలో రాణించారన్నారు. ఇలాంటివారిని స్ఫూర్తిగా తీసుకుని ఇతర విద్యార్థులు ముందుకు సాగాలన్నారు. ఏటా వార్షికోత్సవంలో భాగంగా పోటీలు జరుపుతున్నామన్నారు. బాలబాలికలు ఉత్సాహంగా పాల్గొన్నారు. పోటీల్లో పాల్గొన్నవారికి ప్రశంసాపత్రాలు అందజేశారు. కళాశాల యాజమాన్య ఎండీ అమరావతి, డైరెక్టర్ రంజిత్, ప్రజ్వల్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్డీయే విజయంపై హర్షం



మీడియాతో ఎమ్మెల్యే రవికుమార్ తదితరులు

శిడ్లఘట్ట, జూన్ 5: దేశవ్యాప్తంగా ఎన్డీయే మిత్రపక్షాల అభ్యర్థులు విజయం సాధించడంపై హర్షం వ్యక్తం చేస్తున్నట్టు ఎమ్మెల్యే రవికుమార్ పేర్కొన్నారు. బుధవారం మేలూరులోని నివాసంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ కర్ణాటకలో 28 లోక్‌సభ స్థానాలకు గాను ఎన్డీయే మిత్రపక్షాలు 19 సీట్లు సాధించాయని, విజేతలకు వ్యక్తిగతంగా అభినందిస్తున్నట్టు తెలిపారు. కోలారు, చిక్క బళ్ళాపుర, చిత్రదుర్గ, తుమకూరు లోక్‌సభ నియోజకవర్గాలు బయలుసీమ ప్రాంతాల న్నారు. ఈ నాలుగుస్థానాల ఎంపీలు ప్రధానితో భేటీ అయి ఈ ప్రాంతాలకు శాశ్వతనీరు కల్పించేలా చొరవ చూపాలని కోరారు. ఇందుకు తనవంతు సహకారం అందిస్తానన్నారు. ప్రధాని నరేంద్రమోదీ, మాజీ ప్రధాని దేవేగౌడ, రైతు సంక్షేమాన్ని ఆకాంక్షించే మాజీ సీఎం కుమార స్వామి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్లేందుకు చొరవ చూపుతారన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. కుమార స్వామి 2లక్షలకుపైగా ఓట్ల మెజారిటీతో మండ్య ఎంపీగా గెలుపొందడం సంతో షంగా ఉందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడాది పాలన పూర్తి చేసుకుందని అయితే సాధనలు శూన్య మన్నారు. సీఎం సిద్దరామయ్య, డీసీఎం డీకే శివకుమార్‌లు గ్యారెంటీల గురించి మాట్లా డుతుంటారని అయితే అభివృద్ధి పట్టించు కోలేదన్నారు. ప్రస్తుత ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ప్రజలు తగిన పాఠం చెప్పారన్నారు. ఇకనైనా అభివృద్ధి పట్ల దృష్టి సారించాలన్నారు. సమా వేశంలో జేడీఎస్ తాలూకా అధ్యక్షుడు డీ వెంకటేశ్, బంకు మునియప్ప, మేలూరు మంజునాథ్, శివారెడ్డి, తాదూరు రఘు, నగరసభ సభ్యుడు రాఘవేంద్ర ఇతర ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.